నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

## నారాయణపేట

మంగళవారం 21 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 21, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12

ప్రచార

# హోరు

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం
- ఓట్లు అభ్యర్థిస్తూ.. మ్యానిఫెస్టో వివరిస్తూ..
- ప్రజల బ్రహ్మరథం

లో ప ల పే జీ ల్లో..



వనపర్తి తాసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్న అధికారులు (ఫైల్)

క్షణాల్లో రిజిస్ట్రేషన్.. నిమిషాల్లో మ్యుటేషన్.. ఇది ధరణి ప్రత్యేకం.. ఇంత మంచి పోర్టల్‌ను తొలగించి.. పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యలపై రైతులు కన్నెర్ర చేస్తున్నారు. మళ్లీ పాత పద్ధతిని తీసుకొస్తామని చేస్తున్న ప్రకటనలతో ఆందోళన చెందుతున్నారు. మా భూములు లాక్కోవాలని.. హక్కులు హరించాలని చూస్తే సహించేది లేదని, ఓటుతో బుద్ధి చెబుతామని కర్షకులు ముక్తకంఠంతో చెబుతున్నారు. పహాణీ, ఆర్వోఆర్ నకలు పుట్టించి మా భూములపై బినామీలు రుణాలు తీసుకొని కష్టాల పాలు చేసిన వ్యవస్థ మాకొద్దంటూ నినాదిస్తున్నారు. మళ్లీ పాత వ్యవస్థ తెచ్చి పహాణీలో 56 కాలమ్స్ చేరుస్తామని చెబుతున్న ప్రకటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది. దీంతో దళారులు పుట్టుకొస్తారని.. లంచాలు ఇవ్వందే పనులు జరగవని అభిప్రాయపడుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులతో అన్నదాతలు పడిన కష్టాలను గుర్తు చేసుకుంటున్నారు. ధరణితో మా భూములు మాకు దక్కాయని.. అమ్మాలన్నా కొనుగోలు చేయాలన్నా నిమిషాల్లో పని పూర్తవుతుందని.. మా భూముల వివరాలు సెల్‌ఫోన్లలో చూసుకుంటున్నాం.. అలాంటి వ్యవస్థను బంగాళాఖాతంలో వేస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# ధరణిపై అక్కసు

- పటేల్, పట్వారీ వ్యవస్థకు కాంగ్రెస్ బీజం
- అదే జరిగితే మళ్లీ లంచాల రాజ్యమే..
- రైతుల నోట్లో మట్టికొట్టేందుకు స్కెచ్
- భూములు లాక్కోవాలని కుట్ర
- కాంగ్రెస్ నేతలపై రైతన్న కన్నెర్ర

వివరాలు 6లో..

- సాగుకు 3 గంటల కరెంటే చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అహంకారపు మాటలపై కన్నెర్ర

# కాంగ్రెస్‌కడుపు మంట




- తిప్పికొట్టాలంటున్న కర్ణాటక రాష్ట్ర రైతులు
- కాంగ్రెస్ పాలనొస్తే ఘోస తప్పదని హెచ్చరిక

- ఎన్నికల వేళ రైతులను కించపర్చేలా వ్యాఖ్యలు
- మాటలపై రైతుల్లో కట్టలుతెంచుకున్న ఆగ్రహం
- 10హెచ్‌పీ బోరు మోటర్లు బిగిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయంటున్న సన్న, చిన్నకారు కర్షకులు
- విద్యుత్ కష్టాలు తెచ్చేందుకే కుట్ర అంటూ ఎక్కడికక్కడ నిలదీత



7వ పేజీలో

బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరంగా కరెంట్ ఇస్తుంటే.. కాంగ్రెస్‌కు మాత్రం కడుపు మండుతున్నది. 24 గంటలు దండగ.. 3 గంటలే చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై ఉమ్మడి జిల్లా రైతన్నలు భగ్గుమంటున్నారు. 10 హెచ్‌పీ బోరు మోటర్లను వాడితే ఎన్ని ఎకరాలకైనా నీరు పారించవచ్చని చెబుతున్న ఉచిత సలహాలు కాక పుట్టిస్తున్నాయి. ఎన్నికల ముందే ఆ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుండటంతో తర్వాత సంగతేమిటని గ్రామాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఏ రైతును కదిలించినా వారి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టెన్ హెచ్‌పీ మోటర్లు ఒకేసారి నడిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయని, సబ్‌స్టేషన్లలో బ్రేక్‌డౌన్లు ఖాయమని ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అంటున్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో హస్తం ప్రభుత్వ పాలన కళ్లారా చూస్తున్న అక్కడి ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. అయితే తెలంగాణలోనూ పాగా వేయాలని కుట్ర రాజకీయం చేస్తుండడంతో తగిన బుద్ధి చెబుతామని ఇక్కడి కర్షకులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు. అసలు వ్యవసాయం గురించి తెలుసా? ఏ రైతయినా పది హార్స్‌పవర్ మోటర్ ఎందుకు పెట్టుకుంటాడా? అని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాళ్లకు అధికారం అప్పగించామా.. ఇక మా బతుకులు ఆగమే అని ఆలోచన చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే..
- వారికి అధికారమిస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- దళితులది సెంటుభూమి పోయినా నాదే బాధ్యత..
- 11 సార్లు పాలనలో ఉండి చేసిందేమిటి?
- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

12

# చిచ్చుపెట్టే వారితో జాగ్రత్త..



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మర్లులో ప్రచారంలో భాగంగా బజ్జీలు వేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కోస్గిలో సీఎం కేసీఆర్ సభాస్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# రేపు కోస్గికి సీఎం కేసీఆర్

- 50 వేల మందిని తరలించేలా ఏర్పాట్లు
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- అధికారులతో మాట్లాడిన మంత్రి పట్నం నరేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌కు టీడీపీ నేతల మద్దతు, గులాబీ జెండాలతో ప్రచారం చేస్తామని వెల్లడి

వివరాలు 12లో..